# బోథ్‌లో ప్రగతి పరుగు

## అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న ఆదివాసీ నియోజకవర్గం

- పదేండ్లలో గణనీయ మార్పు
- వైద్య, విద్య, రవాణా, సాగునీటి రంగాలకు ఊతం
- గిరిజనాభివృద్ధికి పలు పథకాలు
- ప్రజలకు మెరుగైన సౌకర్యాలు



బజార్ హత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం


బోథ్ టూ ధన్నూర్ రోడ్డు



ఆదిలాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ ): ఉమ్మడి రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ ని యోజకవర్గం వెనుకబడిన ప్రాంతంగా ఉండేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నియోజకవర్గ ప్రజలకు వరంగా మారాయి. వివిధ రంగాలకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ ప నులు చేపడుతున్నది. వైద్య, విద్య, రవాణా, సాగునీరు, వ్యవసాయంతో పాటు ఇతర రంగా ల్లో గణనీయమైన ప్రగతి సాధించింది. ప్రభు త్వం పథకాల కారణంగా ప్రజలకు మెరుగైన వై ద్యసేవలు అందుతుండడంతో ఆరోగ్యంగా ఉం టున్నారు. గతంలో ఏ గ్రామానికి వెళ్లాలన్న రోడ్డు సౌకర్యం ఉండేదికాదు, వాగులు, వంకలు పొంగి రాకపోకలు నిలిచేవి. రోడ్లు, వంతెనల నిర్మాణం తో ప్రజలకు రవాణా సమస్యలు లేకుండా పో యాయి. సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ పథకాల ఫలితంగా రైతులకు సాగునీరు అందుతుంది. గతంలో ఒక్క పంట సాగుచేయాలంటే ఇబ్బందులు పడే అన్నదాతలు ఇప్పుడు రెండు పంటలు సాగు చేస్తూ సంతోషంగా జీవిస్తున్నారు. పాఠశాల భవనాలు సరిగా లేక విద్యార్థుల చదువులు ముందుకు సాగేవి కావు. ప్రభుత్వం పక్కా భవనాలు నిర్మించడంతో పేద విద్యార్థులు బాగా చదువుకుంటున్నారు.

### వైద్యసేవలకు పెద్దపీట

బోథ్ నియోజకవర్గంలో ఏజెన్సీ గ్రామాలు ప్రజలకు వైద్యసౌకర్యాలు సరిగా అందకపోడవంతో తీవ్ర ఇబ్బందులు పడేవారు. సీజనల్ వ్యాధులతో మరణాలు సంభవించేవి. నియోజకవర్గంలో వైద్యసేవలను మెరుగుపర్చడానికి ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టింది. బోథ్ మండలం కేంద్రంలోని 30 పడకల కమ్యూనిటీ దవాఖాన భవనానికి ప్రభుత్వం రూ. 10.50 కోట్లను మంజూరు చేయగా పనులు ప్రారంభమయ్యాయి. బోథ్ నియోజకవర్గంలో తొమ్మిది రూ. 144 లక్షలతో ఆరోగ్య ఉప కేంద్రాలు తలమడుగు, భీంపూర్, పొచ్చర, బొరిగామ, తలమద్రి, ఇచ్చోడ,. అందూర్, చింతల్‌బోరి, కరత్వాడలో నిర్మిస్తున్నారు.

నియోజకవర్గంలో రూ. 90 లక్షలతో నేరడిగొండ, సొనాల, తాంసి, భీంపూర్, నర్సాపూర్, గుడిహత్నూర్, ఇచ్చోడ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం కోసం వచ్చే వారికి వసతులు కల్పించారు. తలమడుగు మండలం కేంద్రంలోని అన్ని వసతులతో కూడిన దవాఖన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1.50 కోట్లు మంజూరు చేసింది. రూ.1కోటితో తలమడుగు, పొచ్చర, బోరిగామ, కరత్వాడ, ఇచ్చోడల్లో నిర్మిస్తున్నారు. ఒక్కో సెంటర్‌కు రూ.20 లక్షలు కేటాయించారు.


బోథ్, కుంటాల రోడ్డు

### రహదారులు, వంతెనల నిర్మాణం

నియోజకవర్గంలోని రహదారులు, వంతెనలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వం భారీగా రోడ్లు, వంతెన నిర్మాణం చేపట్టడంతో ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు దూరమయ్యాయి. రూ. 6.52 కోట్లతో బోథ్ నుంచి నిర్మల్ జిల్లాలోని అడెల్లి వరకు కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణం జరుగుతున్నది. వీటితో పాటు నియోజకవర్గంలో రూ. 42.29 కోట్లతో మారుమూల గిరిజన గ్రామాలకు కొత్తగా ప్రభుత్వం బీటీ రోడ్లను, రూ.6.40 కోట్లతో బజార్‌హత్నూర్ మండంల కొల్హారి నుంచి మొర్కండి వరకు వంతెనలు, రూ. 18 కోట్లతో జమ్డాపూర్ నుంచి కరంజీ వరకు బీటీ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. రూ. 53.68 కోట్లతో నియోజకవర్గంలోని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ రోడ్ల నిర్మాణాలు, రూ. 7.39 కోట్ల తో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో వంతెనలు నిర్మించారు.



ముక్రా కే వైకుంఠధామం

### సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం

నియోజకవర్గంలో సాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి ఉండేది. వానకాల పంటలను మాత్రమే సాగు చేసేవారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత నియోజకవర్గంలో సాగునీటి రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. ప్రాజెక్టుల నిర్మాణాలతో పాటు మిషన్ కాకతీయ పథకంలో భాగంగా చెరువుల మరమ్మతులు, చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపట్టారు. రూ. 368కోట్లతో భీంపూర్ మండలం పిప్పల్‌కోటి వద్ద పెన్‌గంగ పై సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు. 112 చెరువులకు మరమ్మతులు చేపడంతో 24 వేల ఆయకట్టు పెరిగింది. నియోజకవర్గంలో కొత్తగా 9 చెరువులు, 23 చెక్‌డ్యాంలను నిర్మించారు.

### పాఠశాలల భవనాలు

రూ. 24 కోట్లతో భీంపూర్, బోథ్, ఇచ్చోడ, సిరికొండ, తలమడుగులో కస్తూర్బా స్కూళ్లు, హాస్టల్ భవనాలను ఏర్పాటు చేశారు. రూ. 9 కోట్లతో మన్నూర్, కజ్జర్ల, నర్సాపూర్, నిపాని, దేగామ, బోథ్‌లలో విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేశారు. దీంతో ఆయా గ్రామాల రైతులు, ప్రజలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుంది. రూ. 13.50 కోట్లతో బోథ్, ఇచ్చోడ, తాంసి, తలమడుగు, గుడిహత్నూర్‌లో పంటలను నిల్వ చేసుకునేందుకు గోదాములు నిర్మించారు.

### రెసిడెన్షియల్ స్కూళ్లు

పేద విద్యార్థుల చదువుల కోసం పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తుంది. ఇందులో భాగంగా భోథ్ నియోజకవర్గంలో 6 బీసీ, మైనార్టీ స్కూళ్లను ఏర్పాటు చేసింది. దీంతో పాటు నియోజకవర్గంలో గిరిజన విద్యార్థుల కోసం డిగ్రీ కళాశాలను సైతం కొనసాగిస్తుంది. నియోజకవర్గంలోని బజార్‌హత్నూర్, గుడిహత్నూర్, బోథ్‌లలో ఆదర్శ పాఠశాలలు పేద విద్యార్థులకు వరంగా మారాయి. మన ఊరు, మనబడి ఫథకంలో భాగంగా మొదటి విడుతలో 112 పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పించింది.


నిర్మాణంలో ఉన్న బోథ్ దవాఖాన

### దళితులకు వరంగా దళితబస్తీ

భూమిలేని వ్యవసాయ ఆధారిత దళిత కుటుంబాలకు దళితబస్తీ పథకం వరంగా మారింది. నియోజకవర్గంలోని 9 మండలాల్లో 1019 మంది లబ్ధిదారులకు రూ.111.27 కోట్లతో 2557 ఎకరాల భూమిని ప్రభుత్వం పంపిణీ చేసింది. దీంతో గతంలో కూలీలుగా ఉన్నవారు రైతులుగా మారారు. సర్కారు ఉచితంగా ఇచ్చిన భూముల్లో రెండు పంటలు సాగు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. దళితబంధు పథకంలో భాగంగా నియోజకవర్గంలో రూ.10 కోట్లతో 100 మంది లబ్ధిదారులకు వివిధ యూనిట్లను పంపిణీ చేశారు.

### బీఆర్ఎస్ వెంట నియోజకవర్గ ప్రజలు

బీఆర్ఎస్ ప్రభు త్వం అమలు చేస్తు న్న అభివృద్ధి, సంక్షే మ పథకాలు ప్రజలకు వరంగా మారాయి. నియోజకవర్గంలో కొన్ని పెం డింగ్‌లో ఉన్న పనులకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పూ ర్తి చేస్తాను. గ్రామాల్లో ప్రచారానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుంది. మహిళలు, వృద్ధులు, యువకులు గ్రామాల్లో మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి అధికారంలోకి తీసుకువస్తామన్నారు.

**- జాదవ్ అనిల్, బోథ్, అభ్యర్థి**

---

# బీడీ కార్మికుల్లో జీవనభృతి వెలుగులు

- శుభవార్త చెప్పిన సీఎం కేసీఆర్
- బీడీ పింఛన్ కటాఫ్ తేదీ ఎత్తివేత
- ఇకపై పీఎఫ్ నంబర్ ఉంటే చాలు 'ఆసరా'కు అర్హులు
- నిర్మల్ నియోజకవర్గంలో మరో 10వేల మందికి లబ్ధి

నిర్మల్, నవంబర్ 14(నమస్తే తెలంగాణ):తెలంగాణ రాక ముందు బీడీ కార్మికుల బతుకులు దు ర్భరంగా ఉండేవి. బీడీ కట్టపై పుర్రె, తేలు గుర్తుతో కాంగ్రెస్ సర్కారు బీడీ పరిశ్రమను ప్రమాదంలో పడేసింది. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత జీ ఎస్టీ తీసుకొచ్చి బీడీ పరిశ్రమను మరింత ఆగం చే సింది. దీంతో చాలా మంది ఈ పరిశ్రమపై ఆధారపడ్డవారు ఆదాయం లేక ఇల్లు గడవని దుస్థితిలోకి వెళ్లిపోగా, రాష్ట్రంలోని సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం బీడీ కార్మికులకు వెలుగురేఖగా నిలిచింది. బీడీ కార్మికులకు ప్రతి నెలా రూ.2016 పింఛన్‌ను అందజేసి వారు గౌరవంగా బతికేలా చేశారు. కొద్దిరోజులుగా టేకేదారులకు సైతం ఆర్థిక సాయాన్ని అందజేస్తుండడంతో నిర్మల్ నియోజకవర్గంలో 32,522 మంది బీడీ కార్మికులు, 400 మంది టేకేదార్లకు లబ్ధిచే కూరుతున్నది. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఆసరా పింఛన్లను రూ.5016 వరకు పెంచుతామని సీఎం కేసీఆర్ భరోసానిచ్చారు. కాగా చాలా రోజులుగా ఆసరా పింఛన్ కోసం ఎదురు చూస్తున్న బీడీ కార్మికులకు సీఎం కేసీఆర్ ఇటీవల శుభవార్త చెప్పారు. మళ్లీ అధికారంలోకి రాగానే కటాఫ్ తేదీని తొలగించి పీఎఫ్ ఉన్న బీడీ కార్మికులందరికీ పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో నిర్మల్ నియోజకవర్గంలో పీఎఫ్ నంబర్ ఉన్న దాదాపు 10 వేల మంది బీడీ కార్మికులు, మరో 250 మంది టేకేదార్లకు కొత్త పింఛన్ రానున్నది. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీపై బీడీ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

---

# సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలి

- సిబ్బంది, బృందాలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకుడు గణేశ్ బావురావు పటేల్

ఎదులాపురం, నవంబర్14: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా బృందాలన్నీ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకుడు గణేశ్ బావురావు పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ పరిశీలకుడు అశోక్ గోయల్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి శాసన సభ ఎన్నికల నిర్వహణపై పీవో, ఏపీవో ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకుడు మాట్లాడుతూ.. జిల్లాలోని ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు పనిచేయాలని సూచించారు. విధినిర్వహణలో సమస్యలు ఎదురైతే వెంటనే తెలియజేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్, పరిశీలన ప్రక్రియ పూర్తయినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ స్లిప్‌లను ఓటర్లందరికీ పంపిణీ జరిగేలా చూడాలన్నారు. సరిహద్దు చెక్‌పోస్టులు, గ్రామాల్లో పూర్తి నిఘా ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బందికి రవాణా ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్లు ఖుష్బూగుప్తా, శ్యామలాదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మహతో, సిబ్బంది ఉన్నారు.


వీసీలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ రాజ్

### వెబ్‌కాస్టింగ్‌పై వీడియోకాన్ఫరెన్స్

వెబ్‌కాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీకి కట్టుదిట్టమైన కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు. మం గళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని, దీనికి అవసరమైన మేర యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ముందుస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. వివిధ పార్టీల అభ్యర్థులు, అనుచరులకు సీ –విజల్ యాప్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ, ఎన్నికల కోడ్ ఉల్లంఘనను అరికట్టేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఖుష్బూగుప్తా, శ్యామలాదేవి, ఆర్‌వో స్రవంతి, అధికారులు ఉన్నారు.